రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి: ఏసీపీ

బేగంపేట్, ఫిబ్రవరి 10: బేగంపేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన కృషి చేస్తున్నామని బేగంపేట్ ఎసిపి గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం బేగంపేట రసూల్పుర జంక్షన్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని బేగంపేట ఇన్స్పెక్టర్ రామయ్య ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాపయ్య లతో కలిసి ప్రమాద ఘటన స్థలాలను పరిశీలించారు. ప్రమాదాలు జరిగే స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా లేక మెట్రో పిల్లర్ దగ్గర పుటోవర్ బ్రిడ్జి అయిన నిర్మించాల అనే విషయాలను పరిశీలిస్తున్నామని ఏసిపి గోపాలకృష్ణ తెలిపారు త్వరలోనే ఈ సమస్యలకు పరిష్కారం చూపనున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీఐ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 10: రెడీ మిక్స్ వాహనం విద్యార్థులపైకి దూసుకురావడంతో గాయాలైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతాయిపల్లిలో సోమవారం జరిగింది. తూంకుంట నుంచి అంతాయపల్లికి వెళ్తున్న రెడీమిక్స్ వాహనం ఎదురుగా వచ్చిన కారును తప్పించబోయి బిట్స్‌పిలానీ చౌరస్తా సమీపంలో రోడ్డు పక్కన నిలబడిన అంతాయపల్లికి చెందిన భవాని, గాయత్రిలపైకి లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో వారిద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం తరలించారు. గ్రా మస్తులు, తోటి విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులకు నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు.

నిరాటంకంగా అభివృద్ధి పనులు

● పనుల ప్రారంభోత్సవంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి10: పదేండ్ల కాలంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో తాము ప్రారంభించి చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిరాటంకంగా కొనసాగిస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావుగౌడ్ అన్నారు. అందుకు ఎన్ని కష్టాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని పేర్కొన్నారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని భవానీనగర్‌లో దాదాపు రూ.20 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమతో పాటు జీహెచ్ఎంసీ, జల మండలి, రెవెన్యూ అధికారులు విద్యాసాగర్, స్వర్ణలత, కౌశిక్, కుశాల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



భవానినగర్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, తదితరులు

ఆలయ పునరుద్ధరణ కమిటీకి అభినందనలు

కమిటీ సభ్యులను అభినందిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10: ఆర్టీసీ క్రాస్ రోడ్ గణపతి ఆలయ పునరుద్ధరణ కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా ప్రమాణ స్వీకారం, సన్మాన కార్యక్రమం ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అనిల్ కుమార్, బీఆర్ఎస్ యువనేత ముఠా జై సింహ, కాంగ్రెస్ నాయకుడు అరవింద్ కుమార్, స్థానిక కార్పొరేటర్ పావని హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించి ప్రసంగించారు. కమిటీ చైర్మన్ మారిశెట్టి నరసింగరావు, ఈవో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. కమిటీ సభ్యులు జిల్లా శివకుమార్, మీసాల రాజేశ్, డి.భాను చందర్, గడప భాగ్యలక్ష్మి, సాయికీర్తి, గిరి బాబు, దినేశ్, నవీన్‌కుమార్, సురేశ్, గజానంద్, గణేశ్, లలిత, రామకృష్ణ, శ్రీనివాస్, శివకుమార్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్‌ను సత్కరించారు. నేతలు శీలం సత్యనారాయణ, యాదగిరిగౌడ్, జయేంద్రబాబు, సంజీవరెడ్డి, నర్సింగ్, శంకర్, జగదీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బైసాఖి టోర్నమెంట్ విజేత రాయల్ చాలెంజర్స్

విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 10: సిక్కు మత వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్‌పేట్‌లోని గురుగోవింద్ సింగ్ స్టేడియంలో నిర్వహించే క్రికెట్ పోటీలు ముగిశాయి. నగర నలుమూలల నుంచి వచ్చిన సిక్కు క్రీడాకారుల జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. ఈ నెల 6 నుంచి కొనసాగుతున్న ఈ పోటీల్లో అమీర్‌పేట్‌కు చెందిన రాయల్ చాలెంజర్స్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలువగా, ద్వితీయ స్థానంలో కిషన్ బాగ్‌జట్టు నిలిచింది. విజేతలకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన వారిలో సిక్కులు అందరికంటే ముందు వరసలో ఉన్నారని అన్నారు. ప్రతి యేటా జరుపుకునే బైసాఖి వేడుకల్లో భాగస్వాములయ్యేందుకు నగర నలుమూలల నుంచే కాకుండా పక్క జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా సిక్కులు విశేషంగా తరలివస్తుండడం ఆనవాయితీ అయినందున, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తలసాని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంతోశ్ మణికుమార్, దాడి ప్రవీణ్ రెడ్డి, అమీర్‌పేట్ గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు సర్దార్ దర్శన్ సింగ్, ప్రతినిధులు సురేందర్ సింగ్, నరేందర్ సింగ్, సుమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. క్రీడలు

ఆకట్టుకున్న భరత నాట్యం

ముషీరాబాద్, ఫిబ్రవరి 10: ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్, లాస్య నృత్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో శృంగేరి శంకర మఠంలో నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. ప్రముఖ నాట్య గురువు విశాఖ ప్రకాశ్ శిష్యురాళ్లు ప్రదర్శించిన భరత నాట్యం రమణీయంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలాచారి పాల్గొని నృత్యకారులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. యువకళా వాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది కలగా పార్వతి, ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి, రఘుశ్రీ, మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నృత్యకారులను సత్కరించిన కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలచారి

ఆకట్టుకున్న మిమిక్రీ మ్యాజిక్

రమణాచారిని సత్కరించిన కళా జనార్దనమూర్తి

ముషీరాబాద్, ఫిబ్రవరి 10: చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన మిమిక్రీ మ్యాజిక్ మైమ్ కళాకారులచే నిర్వహించిన మ్యాజిక్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రమాణాచారిని గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి ఘనంగా సత్కరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మహంకాళి ఇన్‌స్పెక్టర్ కె.పరుశురాం అన్నారు. మహంకాళి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు స్కిట్ రూపంలో తపస్య జూనియర్ కాలేజ్‌విద్యార్థులకు హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ వారు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు బ్యాంకు సిబ్బంది అని, కేవైసీ అప్డేషన్ అని, మీకు ఓటీపీ వస్తుంది అని కాల్స్ చేస్తారని అన్నారు. బెట్టింగ్ యాప్స్, వాట్సాప్ , ఇంస్టాగ్రామ్ స్నాప్ చాట్ టెలిగ్రామ్ యాప్‌లకు లింకులను పంపించి వాటిని క్లిక్ చేయడం ద్వారా వారి అకౌంటు నుంచి సమాచారాన్ని పొంది అకౌంట్ల ద్వారా కూడా ఆటోమేటిగ్గా అమౌంట్ డిడక్షన్ జరుగుతుందన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఏదైనా సైబర్ నేరం జరిగినట్లయితే 1930కు కాల్ చేసి ఏ నబర్ నుంచైనా ఈమెయిల్ గానీ లింకును తెలియజేసినట్లయితే వాటిని బ్లాక్ చేసి పోయిన అమౌంట్ని హోల్డ్ చేయటానికి అవకాశం ఉంటుందని తెలియ చేశారు. – బేగంపేట్

ప్రజల పక్షాన నిలబడి పోరాడుతాం

సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10: ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఆమ్ ఆద్మీ పార్టీ టీజీ కన్వీనర్ డి.సుధాకర్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి సుధాకర్ సమక్షంలో పలువురు ఆప్‌లో చేరారు. అనంతరం మాట్లాడారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌పై కేంద్రం అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. లిక్కర్‌కు సంబంధించి ఆధారాలు చూపలేదని ఏద్దేవా చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌పై చేసిన ఆరోపణలు ఆరు నెలల్లో నిరూపిస్తే తాము రాజకీయాల నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు. లేదంటే మీ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఆప్‌ను దేశ వ్యాప్తంగా బలోపేతం చేసి ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి సాలమాన్‌రాజ్ మాట్లాడుతూ రాజకీయంలో గెలుపోటములు సహజమని అన్నారు. కార్యకర్తలు నిరాశ చెందొద్దని సూచించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ ప్రజా సమస్యలపై గళం విప్పుతామని చెప్పారు. కార్యక్రమంలో పంతాటి రాజు, మాజీ కోర్ కమిటీ మెంబర్ రాము గౌడ్, డాక్టర్ అన్సారి, డాక్టర్ లాక్ష్యా నాయుడు, జావిద్ షరీఫ్, రాజేశ్వర్, ఉమారాణి, సుందర్ జేమ్స్, నిజాముద్దీన్, సుల్తాన్, దర్శనం రమేశ్, కొడంగల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి మరింత కృషి

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ ముదిరాజ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10: పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కనాయకుడు, కార్యకర్త కృషి చేయాలని చేయాలని రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ అన్నారు. రాంనగర్ లో డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారంచేయాలి అన్నారు. ఈ సందర్భంగా పార్టి ని అందించన క్యాలెండర్, డైరీలను నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. పార్టీ సీనియర్ నాయకుడు నాగభూషణం, ముదిగొండ మురళీ, జ్ఞానవేశ్వరి, గోక నవీన్, శ్రీకాంత్ ముదిరాజ్, సందీప్, ఎర్రం శేఖరం, దండు వెంకటేశ్, వాసు, తులసి, మంజూల, లక్ష్మీ బాయి తదితరులు పాల్గొన్నారు. చెప్పారు.

ఇద్దరు మహిళ లకు తీవ్ర గాయాలు

బేగంపేట్, ఫిబ్రవరి 10: రసూల్‌పురా మెట్రో స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. బేగంపేట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలను ఇన్‌స్పెక్టర్ చిర్ర రామయ్య తెలిపారు. వల్లభాయ్ పటేల్ నగర్‌కు చెందిన టి.యాదమ్మ(42) బంజారాహిల్స్‌లో హౌస్‌కీపింగ్ పనిచేస్తుంది. రోజు మాదిరిగానే పనికి వెళ్లడం కోసం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయలుదేరి బస్సు ఎక్కడం కోసం రసూల్‌పురా మెట్రోస్టేషన్ వద్ద రోడ్డు దాటేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో ఎదరుగా మరో మహిళ లక్ష్మి(37) రోడ్డు దాటబోయింది. ఇద్దరు మహిళలు ఎదురెదురుగా రోడ్డు దాటుతూ మధ్యలోకి చేరుకున్నారు. ఆ సమయంలో మితిమీరిన వేగంతో వచ్చిన బెంజ్ కారు వ్యాగ్నర్ కారును వెనుక నుంచి బలంగా ఢీకొంది. దీంతో వ్యాగ్నర్ కారు ఇద్దరిపైకి దూసుకుపోయింది. ఘటనలో యాదమ్మ ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి, కుడి చెయ్యి విరిగిపోయింది. లక్ష్మి ఎడమకాలు విరగడంతో పాటు వెన్నుముఖకు తీవ్ర గాయమైంది. సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వెంటనే సవరించాలి

మహా ధర్నాలో అభివాదం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కవాడిగూడ, ఫిబ్రవరి 10: కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను వెంటనే సవరించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన హామీలు అమలయ్యేంత వరకూ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని వీరభద్రం, తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాని, అంబానీలకు మేలు చేసే విధంగా ఉందని మండిపడ్డారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనార్టీలు, మహిళలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రజలను దూరం చేసే విధంగా బడ్జెట్ రూపొందించారని ఆరోపించారు. దీంతో ఉపాధి అవకాశాలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, ఈ బడ్జెట్‌ను సవరించేంత వరకూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని తెలంగాణ నుంచి ఎన్నికైన కేంద్ర మంత్రులు గోరంతను కొండంత చేసి చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల కోసం పట్టించుకోలేదని, రైతుల ఆత్మహత్యలను నివారించే ప్రయత్నం చేయలేదన్నారు. విభజన హామీల్లో తెలంగాణ రాష్ట్రానికి ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, హైస్పీడ్ రైల్వేలైన్ ప్రాజక్టులకు జాతీయ హోదా వంటివి బడ్జెట్‌లో పెట్టకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి కూడా బడ్జెట్‌లో ఏమీ సాధించలేక పోయారని ఎద్దేవాచేశారు. వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, జి.నాగయ్య, చుక్కా రాములు, జూలకంటి రంగారెడ్డి, స్కైలాబ్‌బాబు, ఎంవీ రమణ, ధర్మానాయక్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాధర్నాలో ప్రజా సంఘాల నాయకులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, ఆర్.వెంకట రాములు, ఆర్.శ్రీరామ్‌నాయక్, బండారు రవి, ఎండీ అబ్బాస్, ఆశయ్య, రవీందర్, హిమబిందు, నరసింహ, అనగంటి వెంకటేష్, టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన నైపుణ్యాల శిబిరం ప్రారంభం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 10: ఓయూ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఓర్సు అన్‌లాకింగ్ రీసెర్చ్ స్కిల్స్ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ పేరుతో నాలుగు రోజుల ఉచిత పరిశోధనా నైపుణ్యాల శిబిరాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి 10 నుంచి 13 వరకు హెచ్‌సీడీసీ కార్యాలయం, సీఎఫ్ఆర్డీ భవనం, ఓయూ క్యాంపస్‌లోని ఇ-క్లాస్‌రూంలో నిర్వహించబడుతోంది. ప్రారంభంలో డైరెక్టర్ ప్రొఫెసర్. రంజని, కోఆర్డినేటర్ మురళీధర్‌రెడ్డి, ముఖ్య వక్త రమేశ్, చెందిన వివిధ కళాశాలల పరిశోధకులు పాల్గొన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషియల్ స్టడీస్‌లో పనిచేస్తున్న రమేశ్, ఆర్థిక అభివృద్ధి, బ్యాంకింగ్, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలపై పరిశోధన చేస్తున్న ప్రముఖ నిపుణులు కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించనున్నట్లు వివరించారు.

నిప్పంటించుకున్న శ్రవణ్ పరిస్థితి విషమం

బేగంపేట్, ఫిబ్రవరి 10: భార్యతో గొడవపడిన భర్త ఆమె పనిచేసే దుకాణానికి వెళ్లి పెట్రోల్ పోసుకొని నిప్పంటించున్న శ్రవణ్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. కాగా ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. సోమవారం మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దోమలగూడ తాళ్ల బస్తీకి చెందిన శ్రవణ్‌కుమార్ రాణిగంజ్‌లోని బేరింగ్ షాపు లో పని చేస్తుంటాడు. ఇతనికి మౌనిక తో 12 ఏండ్ల క్రితం పెళ్లైంది. వీరికి ఒక కూతురు. భార్య భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో పాటు మౌనికపై అనుమానం పెరిగింది. గొడవల వల్ల ఎనిమిదేండ్లుగా దూరంగా ఉంటున్నారు. శ్రవణ్ తాళ్ల బస్తీలో ఉంటుండ గా మౌనిక దోమలగూడలో ఉంటూ ప్యాట్నీ సెంటర్లోని కామాక్షీ సిల్క్స్‌లో రెండున్నర ఏండ్లుగా క్యాషియర్‌గా పని చేస్తుంది. కుమార్తె శ్రవణ్ వద్దనే ఉం టుంది. భార్య భర్తలు అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడుకునేవారు. కాగా ఆదివారం శ్రవణ్ సాయంత్రం 4 గంటల సమయంలో వచ్చి గొడవ పడ్డాడు. అక్కడి సిబ్బంది వారిని వారించారు. శ్రవణ్ వెళ్లిపోయి తిరిగి రాత్రి 8.30 గంటలకు మళ్లీ వచ్చాడు. రాగానే బాటి ల్లో తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకోని నిప్పంటించుకున్నాడు. సకాలంలో షాపు సిబ్బంది. అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించడంతో గాయాల పాలైన శ్రవణ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. చెప్పారు.

రంగుల హరివిల్లు ఆర్ట్ గ్యాలరీ

గ్యాలరీలో చిత్రాలను వీక్షిస్తున్న రాజమోహన్‌రెడ్డి, తదితరులు

చిక్కడపల్లి ఫిబ్రవరి 10: నిత్య సందర్శకులతో కళకళలాడుతుందని కళాకారుని గ్యాలరీ డైరెక్టర్, పి.కమల ప్రసాదరావ్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి మాట్లాడుతూ హర్ ఆర్ట్ గ్యాలరీని ప్రవాస అమెరికా తెలుగు సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు రాజమోహన్‌రెడ్డి, అనుపమ సందర్శించారు. ఇదే విధంగా, ప్రైవేట్‌రంగాల విశ్రాంత అధికారులు శషిభూషణ శర్మ, మోహన, కులకర్ణి, జాతీయ క్రీడాకారులు రామ్మోహన్, రాంబాబు తదితరులు సందర్శించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ ఆర్ట్ గ్యాలరీ చైర్మన్ పి.ఆర్. సంస్కృతిరత్న కె.ధర్మారావు, గ్యాలరీ ఎండీ పవీఎస్‌ప్రసాదరావు పాల్గొన్నారు.

హెబ్రోను చర్చిలో ప్రార్థనలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి10: గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోను చర్చిలో ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు జరిగాయి. అనుబంధ సంఘాలలో సొసైటీ-ట్రస్ట్ మధ్య ఎన్నో ఏండ్లుగా నెలకొన్న వివాదాలకు ముగింపు పలకడంతో ప్రశాంతత నెలకొన్నది. సోమవారం హెబ్రోను సొసైటీ అధికార ప్రతినిధి రాగి వీరాచారి, ట్రస్ట్ అధికార ప్రతినిధి ఎం.ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఆదివారం భక్తులు అందజేసిన కానుకలను ప్రస్తుత కమిటీ బ్యాంకు అకౌంట్లో జమచేసినట్లు తెలిపారు. చర్చి తలుపులు తెరిచే ఉంటాయని, హెబ్రోను చర్చికి తాళాలు వేశారనే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని పలువురు తెలిపారు. కాగా హెబ్రోన్‌లో తిరిగి ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి చర్చిలోని సొసైటీ, ట్రస్ట్ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

అదాని, అంబానీలకు మేలు చేకూర్చే బడ్జెట్

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 10: కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను సవరించే వరకు ఐక్య ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ పిలుపునిచ్చారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి అధ్యక్షతన సోమవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అదాని, అంబానీలకు మేలు చేకూర్చే విధంగా రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనారిటీలు, మహిళలకు వ్యతిరేకంగా ఉన్నదని అన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రజలకు దూరం చేసే విధంగా ఉన్నదని, ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని, దీనిని సవరించే వరకు ఐక్యంగా పోరాడుదామని అన్నారు. ఉద్యోగులకు పన్ను మినహాయింపులు ఇస్తున్నామని తెలంగాణ నుంచి ఎన్నికైన కేంద్ర మంత్రులు గోరంత చేసి కొండంత చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవంగా ఉద్యోగులకు కార్మికుల కనీస వేతనాల గురించి పట్టించుకోలేదు. రైతుల ఆత్మహత్యల పరంపరను నివారించే ప్రయత్నం చేయలేదు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, హైస్పీడ్ రైల్వే లైన్, ప్రాజెక్టులకు జాతీయ హౌదా ఏ ఒక్కటీ ఈ బడ్జెట్‌లో పెట్టలేదు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఏమీ సాధించలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడు శోభన్, రాష్ట్ర నాయకులు బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు సత్యనారాయణ, దండా వెంకట్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాటూరు బాలరాజ్, గఫూర్, శెట్టి వెంకన్న, రాపర్తి సోమయ్య, సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అంజిలయ్యగౌడ్, ఎం.శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.